W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక





ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

8-3-2025




## నాగార్జునసాగర్ రెగ్యులేటర్ వద్ద కృష్ణా-గోదావరి జలాల కలయిక

- సీఎం రేవంత్, తుమ్మల నాగేశ్వరరావులకు పాలాభిషేకం
- కప్పలబంధం వద్ద ఘనంగా జరిగిన నీటి విడుదల కార్యక్రమం

ఖమ్మం జిల్లాలోని కల్లూరు మండలం కప్పలబంధం వద్ద చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను నాగార్జునసాగర్ మెయిన్ కెనాల్‌కు విడుదల చేయడంతో సాగునీటి కరవుతో విలవిలలాడిన ఖమ్మం జిల్లాకు కొత్త జీవం లభించింది.

05



## ఖమ్మంలో 'నిక్షిప్త' చిట్‌ఫండ్ భారీ మోసం

- పరారీలో నిర్వాహకులు -వందలాది బాధితుల ఆందోళన
- పోలీసులకు ఫిర్యాదు చేసిన డిపాజిట్‌దారులు
- కంపెనీ కార్యాలయానికి తాళం.
- చెల్లింపులు నిలిపివేత - ప్రభుత్వం, పోలీసులు స్పందిస్తారా?
- చిట్ఫండ్ పేరిట వేలాది మంది పొదుపు నిధులు మాయం!
- నమ్మిన వారే ముంచిన మోసం
- నిక్షిప్త చిట్‌ఫండ్ మాయజాలం!
- పోలీసుల విచారణ -
- ఒకరి అరెస్ట్, కానీ ముఖ్య నిర్వాహకులు పరారీలో!

05



03

# ఇందిరమ్మ ఇండ్లపై మంత్రి పొంగులేటి శుభవార్త

- వచ్చేవారం నుంచి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నాం
- అర్థిక లోటు వల్లనే ఆడబిడ్డలకు తులం బంగారం ఇవ్వడం లేదు..
- ప్రతి పథకానికి అమలు చేస్తాం..
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కూసుమంచి, మహా

వచ్చేవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. శుక్రవారం పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి మాట్లాడుతూ పేదవారి ప్రభుత్వం కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుని ఈ రోజుతో 15 నెలలు అయ్యిందని గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్థంగా తయారైందని అయినా కూడా తెలంగాణ ప్రజానీకానికి ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ ముందుకెళ్తున్నామన్నారు.అర్హులైన వారికి అందరికీ రేషన్ కార్డులు ఇస్తాం,రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోలేని కారణంగా తులం బంగారం లేటవుతుంది.



06

## వైభవంగా స్వామివారి కల్యాణ మహోత్సవం

- వకుళ మాత కళ్యాణ మండపం ప్రారంభం
- భక్తిశ్రద్ధలతో జలపాతం లాంటి హర్షధ్వానాలు.
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ప్రత్యేక పూజలు.
- ఆలయాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ

**ఏర్రుపాలెం - మహా:** ఆధ్యాత్మిక చైతన్యాన్ని ప్రతిఫలించే జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నేడు మహోత్సవోత్సాహంతో నిండిపోయింది. భక్తిశ్రద్ధల మధ్య, వేదఘోషల మధురనాదంతో స్వామివారి కల్యాణ మహోత్సవం అద్భుతంగా జరిగింది. ఈ మహోన్నత వేడుకలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పూజలు నిర్వహించారు.

FOLLOW: @ANNTELUGU
8-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## సామినేని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాల



**ముదిగొండ మార్చి 7 మహా:** పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి మండల పరిధిలో మేడేపల్లి గ్రామాన్ని శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా సామినేని నాగమణి చిత్రపటానికి పుష్పగుచ్చాలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆమె మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని ఆయన తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం రూరల్,నేలకొండపల్లి,కూసుమంచి మండల అధ్యక్షులు బెల్లం వేణు,ఉన్నం బ్రహ్మయ్య, వేముల వీరయ్య,ఖమ్మం రూరల్ మాజీ జెడ్పిటిసి వరప్రసాద్,నాయకులు ఇంటూరి శేఖర్,సాయి మెరిట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ కందుల శంకరయ్య తదితరులు ఉన్నారు.

## రోడ్లను శుభ్రం చేసిన ఎమ్మెల్యే జారె



**అశ్వారావుపేట/దమ్మపేట, మార్చి 7, మహా:** దమ్మపేట మండల కేంద్రం లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు జారె ఆదినా రాయణ చేపట్టారు. కాంగ్రెస్ నా యకులు, ప్రభుత్వ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, వివిధ శా ఖల సిబ్బందితో కలిసి ప్రధాన రహదారిపై చెత్తను తొలగించి రహదారులను పరిశు భ్రంగా తీర్చిదిద్దారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, పరిశుభ్రత ప్రతి ఒక్కరి జీవితంలో కీలకమైనదని, సమాజం శుభ్రంగా ఉంటే ఆరోగ్యపరంగా సౌఖ్యం కలుగుతుందని పేర్కొన్నారు. పారిశుద్ధ్య కార్మికుల కృషిని ప్రశంసించిన ఆయన, పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతపై మరింత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

## మా వేతనాలు ఇప్పించండి సారూ...!




**నేలకొండపల్లి, మార్చి 7 మహా:** పంచాయతీ మల్టీఫర్పస్ వర్కర్స్ వేతనాలు ఇప్పించాలని నేలకొండపల్లి మండల పంచాయతీ మల్టీఫర్పస్ వర్కర్స్ ఎంపీడీఓ ను వేడుకున్నారు. మల్టీఫర్పస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీడీఓ కు వినతి పత్రం అందించారు. తమ గోడు ను వివరించారు. సమస్య'ను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ మండలాధ్యక్షుడు షేక్ రహింతుల్లా మాట్లాడారు...గతేడాది ఆక్టోబర్ నుంచి వేతనాలు పెండింగ్ లో ఉన్నట్లు తెలిపారు. అందినకాడికల్లా అప్పులు చేసి కుటుంబాలను పోషించుకుంటున్నామని ! ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల వేతనాలకు చెక్కు అందించి, ఫ్రీజింగ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బుచ్చిరాములు, అనిత, సైదులు, చంద్రకాంత్, నగేష్, వీరబాబు, బోడ్డు ఆంజనేయులు, కస్తాల గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెరువు శిఖం ఇంచు ఆక్రమించిన సహించేది లేదు



**నేలకొండపల్లి, మార్చి 7 మహా:** జిల్లాలో చెరువు శిఖం కు చెందిన భూములను ఇంచు ఆక్రమించినా సహించేది లేదని ఇరిగేషన్ ఎస్.ఈ. మంగళంపూడి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మండలం లోని చెరువుమాధారం చెరువు ఎఫ్ట్యాల్ సర్వే ను పరిశీలించారు. పడవ ద్వారా చెరువు ఆయకట్టు పరిసరాలను సర్వే స్వయంగా పరిశీలించారు. సిబ్బంది కి తగిన సూచనలు చేశారు. మత్స్య సోసైటీ పాలకవర్గం సభ్యులు కలిసి ఎస్.ఈ. కి సమస్యను వివరించారు. రెవిన్యూ శాఖ సర్వేయర్ లు వచ్చి మా చెరువు విస్తీర్ణం హద్దులు చూపించాలని...ఆప్పుడు తామే కంచె ఏర్పాటు చేసుకుంటామని వారు తెలిపారు. రెవిన్యూ అధికారుల దృష్టికి సమస్య ను తీసుకెళ్తానని పేర్కోన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...జిల్లాలోని చెరువు ను ఎక్కడైనా ఆక్రమిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ప్రస్తుతం జిల్లా కు తాగునీటి, సాగు నీటి కోసం 57 టీయంసీ నీటిని కావాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈఈ మన్మధరావు, ఏఈ నరేష్తదితరులు పాల్గొన్నారు.



# మహిళల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం

## 6 లక్షల సబ్సిడీతో సంచార చేపల విక్రయం వాహనం

### పంపిణీ చేసిన రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**కూసుమంచి, మార్చి 7, మహా:** 6 లక్షల సబ్సిడీ తో సంచార చేపల విక్రయం వాహనం పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి మహిళా లబ్ధిదారులకు 10 లక్షల రూపాయల విలువ గల సంచార చేపల విక్రయం వాహనాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తుందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ వ్యాపార యూనిట్ లను ఏర్పాటు చేసి మహిళల స్వావలంబన దిశగా చర్యలు చేపట్టామని అన్నారు. అర్హులైన మహిళలకు 10 లక్షల రూపాయలు విలువ చేసే సంచార చేపల విక్రయం వాహనంను అందిస్తున్నామని అన్నారు. 6 లక్షల రూపాయల సబ్సిడీ, 3 లక్షల రూపాయలు లబ్ధిదారుని వాటా, లక్ష రూపాయల సెర్ఫ్ బ్యాంక్ లింకేజీ రుణాలతో ఇట్టి వాహనాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను పటిష్టంగా అమలు చేయాలి..

ప్రభుత్వ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి సాగు, త్రాగునీటి సరఫరా, మున్నేరు రిటైనింగు వాల్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రోడ్డు మరమ్మతు, అభివృద్ధి తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో రైతులు వేసిన పంటలో ఒక్క ఎకరం కూడా ఎండి పోవద్దని, పంట పొలాలకు అవసరమైన నీరు ప్రణాళికాబద్ధంగా రైతులకు అందించాలని అన్నారు. నాగార్జున సాగర్, పాలేరు రిజర్వాయర్లలో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని మంత్రి ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, నీరు వృధా కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా పకడ్బందీగా పర్యవేక్షించాలని అన్నారు. సాగునీరు విడుదల షెడ్యూల్ రైతులకు సమాచారం అందించాలని అన్నారు. భక్త రామదాసు, సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించి పాలేరు నియోజకవర్గంలో భూసేకరణ పెండింగ్ బిల్లుల సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో మంజూరైన చెక్ డ్యాంలకు ప్రతిపాదనలు తయారు చేసి యూ.టి. ల నిర్మాణానికి టెండర్లు పిలవాలని మంత్రి ఆదేశించారు. నీటిపారుదల శాఖకు సంబంధించి పనులు గ్రౌండింగ్ అయ్యేలా కార్యాచరణ చేపట్టాలని అన్నారు.

## యువకులు అన్ని రంగాల్లో రాణించాలి..

వికసిత భారత్ యువ పార్లమెంట్ కు సంబంధించి రూపొందించిన పోస్టర్ ను రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం కూసుమంచి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వికసిత్ భారత్ యువ పార్లమెంట్ కు సంబంధించి, జిల్లా స్థాయి పోటీలకు ఖమ్మంలో గల కవితా మెమోరియల్ డిగ్రీ కళాశాలను నోడల్ సెంటర్ గా ఎంపిక చేశారని అన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలలో గల 18- 25 సంవత్సరాల వరకు గల యువతీ యువకులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని, సంబంధించి మార్చి 9వ తేదీ వరకు మై భారత్ పోర్టల్ లో అప్లై చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ చైర్మన్, కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.వి. రమణారావు, జిల్లా ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా. శ్రీనివాస రావు, నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రాం ఆఫీసర్ భానుచందర్, డా. ఎం. రంగారావు తదితరులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
8-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# సీతారామ ప్రాజెక్ట్‌కు కృతజ్ఞతగా భక్తుల పాదయాత్ర

## విజయవాడ కనకదుర్గమ్మ దగ్గరకు రామచంద్రాపురం గ్రామస్తులు

## వీఎం బంజర వద్ద భక్తులకు ఘన స్వాగతం

**భద్రాద్రి కొత్తగూడెం - మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన 37 మంది భక్తులు విజయవాడ కనకదుర్గ అమ్మవారి దర్శనార్థం పాదయాత్ర చేపట్టారు. గతంలో సాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ఈ ప్రాంత ప్రజలకు, సీతారామ ప్రాజెక్ట్ రూపంలో శాశ్వత పరిష్కారం లభించింది. ఈ ప్రాజెక్ట్ సాధనలో కీలకపాత్ర పోషించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ, భక్తులు ప్రత్యేకంగా ఈ యాత్రను నిర్వహిస్తున్నారు. పాదయాత్ర ములకలపల్లి నుండి ప్రారంభమై అనేక గ్రామాల మీదుగా విజయవాడ వైపు సాగుతోంది. మార్గమధ్యంలో వీ.ఎం. బంజర వద్ద స్థానికులు భక్తులను ఘనంగా ఆహ్వానించారు. పూలమాలలు వేస్తూ, ఘన స్వాగతం పలుకుతూ వారి భక్తిశ్రద్ధను ప్రశంసించారు. భక్తుల విశ్రాంతి కోసం తగిన ఏర్పాట్లు చేశారు. సీతారామ ప్రాజెక్ట్ ద్వారా సాగునీటి అందుబాటులోకి రావడం వల్ల వేలాది ఎకరాలకు నీరందింది. రైతుల కలలు సాకారమయ్యాయి. ఈ నూతన జీవనోల్లాసాన్ని, తుమ్మల నాగేశ్వరరావు కృషిని గుర్తుచేసుకుంటూ భక్తులు పాదయాత్ర చేపట్టడం విశేషం. తుమ్మల తమ గ్రామాలకు అంకితభావంతో పనిచేశారని, ఈ యాత్ర ద్వారా తమ కృతజ్ఞతను తెలియజేస్తున్నామని భక్తులు అంటున్నారు. ఈ పాదయాత్రలో యువత, వృద్ధులు, మహిళలు భక్తిభావంతో పాల్గొంటున్నారు. మార్గమధ్యంలో అనేక గ్రామస్థులు భక్తులకు నీరు, ఆహారం అందిస్తూ, వారిని ప్రోత్సహిస్తున్నారు. ప్రజల మద్దతుతో ఈ పాదయాత్ర అర్థవంతంగా కొనసాగుతోంది.

### విజయవాడలో ప్రత్యేక పూజలు

భక్తులు మరికొన్ని రోజుల్లో విజయవాడ చేరుకుని కనకదుర్గమ్మను దర్శించుకుంటారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించనున్నారు. అమ్మవారి కృపతో తమ ఊరికి, రైతులకు మంచి జరుగాలని భక్తులు ఆకాంక్షిస్తున్నారు. సీతారామ ప్రాజెక్ట్ అనుగ్రహం గంగాజలమై రైతులకు లభించిందని, ఈ దివ్య ప్రయాణం తాము అంకితమిస్తామని భక్తులు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల పై మంత్రి పొంగులేటి శుభవార్త



**కూసుమంచి, మార్చి 7,మహా:** వచ్చేవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. శుక్రవారం పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి మాట్లాడుతూ పేదవారి ప్రభుత్వం కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుని ఈ రోజుతో 15 నెలలు అయ్యిందని గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్థంగా తయారైందని అయినా కూడా తెలంగాణ ప్రజానీకానికి ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ ముందుకెళ్తున్నామన్నారు. అర్హులైన వారికి అందరికీ రేషన్ కార్డులు ఇస్తాం,రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోలేని కారణంగా తులం బంగారం లేటవుతుంది. ఆనాటి ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అరాచకం సృష్టించింది. వాటన్నింటినీ గాడిన పెడుతూ అభివృద్ధి, సంక్షేమం చేపడుతున్నాం. ఎక్కడ తగ్గకుండా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. పేదవారి కోసం ఇందిరమ్మ ప్రభుత్వం చిత్త శుద్దితో పని చేస్తోంది. ఇచ్చిన ప్రతి మాటను..హామీని ఆలస్యమైనా నిలబెట్టుకుంటామని మంత్రి పొంగులేటి తెలిపారు. పేదవారి ప్రభుత్వం కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుని ఈ రోజుతో 15 నెలలు అయ్యిందన్నారు.

## మధిరలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను



**మధిర మార్చి 7 మహా:** మధిరలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు శుక్రవారం ఆయన మధిర లో పర్యటించారు. పర్యటనలో భాగంగా ముందుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన తేనీటి విందుకు హాజరయ్యారు. విచ్చేసిన ఎంపీ కి డా.కోట రాంబాబు శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఇటీవలే కేవిఆర్ హాస్పిటల్ నందు ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభించిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మధిర ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన రైల్వే గేటు వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణం కొరకు ప్రతిపాదనలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, డీసీసీబీ డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వరరెడ్డి, యన్నం కోటేశ్వరరావు, అమరవాది సత్యనారాయణ రెడ్డి, సత్యం బాబు, కటికల సీతారామి రెడ్డి, కర్నాటి రామారావు, యట్లగుంట రమేష్, చావలి రామరాజు, సంగయ్య, కపిలవాయి సత్యనారాయణ రాజు, లక్ష్మారెడ్డి, డేవిడ్, కోట జయరాజు, అక్కినపల్లి నాగేశ్వరరావు, బాహాటం శ్రీనివాసరాజు,కాశి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## తాహశీల్దార్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు



**ముదిగొండ మార్చి 7 మహా :** తాహశీల్దార్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా తాహశీల్దార్ కె సునీతఎలిజిబెత్ కేక్ కట్ చేసి మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపి,రెవెన్యూ మహిళా సిబ్బందిని శాలువలతో ఘనంగా సత్కరించారు.అనంతరం తాహశీల్దార్ సునీత మాట్లాడుతూ సమాజంలో మహిళలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు.మహిళలు లేనిదే లోకమే లేదన్నారు.ఈకార్యక్రమంలో నాయబ్ తాహశీల్దార్ కె లక్ష్మి,ఆర్ఐలు కె ప్రసన్నకుమార్,కె వహీదా సుల్తానా రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఈఓ రైతులకు అందుబాటులో ఉండాలి

**కామేపల్లి మార్చి 7(మహా ):** మద్దులపల్లి రైతు వేదిక క్లస్టర్ లో ఏఈఓ రవికుమార్ తన ఉద్యోగం కర్తవ్యం మర్చిపోయారు ఏ రోజు కూడా రైతు వేదిక క్లస్టర్ లో అందుబాటులో రాకుండా రైతులకు చుక్కలు చూపిస్తున్నారు అని శుక్రవారం బీజేపీ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీనివాస్ యాదవ్ మద్దులపల్లి గ్రామంలో విలేకర్ల తో మాట్లాడుతు ఏదైనా పని ఉంటే తన ఇంటి వద్దకు వచ్చి పని చేయించుకుని వెళ్ళండిహుకుం జారీచేస్తూ నేను ఏమైనా మీ జీతగాడిన అని మీ దగ్గరికి వచ్చి పని చేయడానికి అని రైతులకు సమాధానం ఇబ్బందులకు గురించేయడం సరికాదన్నారు అధికార పార్టీ వర్గాలు వారు ఏది చెప్తే అదే విధంగా పనిచేస్తానని న్యాయ పరంగా ఉన్న రైతుల పక్షాన నిర్లక్ష్యం వహిస్తూ రైతులు ఏదైనా ప్రభుత్వ పథకాలు సంబంధించి వివరణ కోరినప్పుడు నేను చెప్పను మీరే తెలుసుకోవాలి అని సమాధానం ఇస్తూ బూతులు తిడుతూ బెదిరిస్తున్నారు అన్నారు పని ఉంటే అధికార పార్టీ నాయకులను తీసుకొని వస్తే చేస్తా అని చెప్తున్నారు ఏ పనైనా డబ్బులు ఇవ్వకుంటే పని జరగదని అంటున్నారు ఏదైనా ప్రభుత్వ పథకాలు సంబంధించి వివరణ కోరినప్పుడు నేను చెప్పను అని సమాధానం ఇస్తున్నారు అన్నారు ఏవో గారికి జెడి గారికి తప్పుడు నివేదకును సమర్పిస్తున్నారు. అకాల వర్షాలతో నష్టపోయినటువంటి రైతులకు నష్ట పరిహారం అందకపోవడానికి కారణం ఏఈఓ తప్పుడు నివేద సమర్పించడం వలన అందలేదు అన్నారు ఇట్టి విషయాన్ని జిల్లా ఉన్నతాధికారి కలెక్టర్ గారు కూడా తెలియజేయపరిచి చర్యలు తీసుకొనేలా చూస్తామన్నారు



FOLLOW: @ANNTELUGU
8-3-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## ఆధ్యాత్మిక భావంతో ముందు సాగాలి



**కామేపల్లి మార్చి 7(మహా ):** ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావాలతో ముందు సాగాలని పేద ప్రజలకు సేవ చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. అమ్మ భగవాన్ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం మండల పరిధిలో కొమ్మినేపల్లి గ్రామంలో ఖమ్మం జిల్లా అమ్మ భగవాన్ ల డీవోటీ రత్నాదేవి,బానోతు నరసింహా నాయక్‌బికస్తూరీబాయి ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం నిర్వహించారు. బట్టలు, బియ్యం పంపిణీ చేశారు. అంతకు ముందు అమ్మ భగవాన్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక జ్ఞానం అలవర్చుకోవాలని తమ తల్లిదండ్రులను ప్రేమించాలని సూచించారు. మాజీ సర్పంచ్ దంపతులు బానోత్ నరసింహ నాయక్ కస్తూరి బాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల మల్లికార్జునరావు, చల్లా మల్లయ్య, మేకపోతుల మహేష్, శీలం పుల్లయ్య, జన్నారపు లింగయ్య, కొమ్మినేని వెంకటేశ్వర్లు, బండి ఎల్లయ్య జలగం శ్రీను, పల్లె ఉపేందర్, జక్కంపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి జాతర



**కామేపల్లి మార్చి 7(మహా ):** మండలంలోని కొమ్మనేపల్లి గ్రామంలో కొలువైన ఉన్న పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు మహా ఘనంగా శనివారం నుండి ప్రారంభం కానున్నాయి. జాతర ఉత్సవాలు 8,9,10,11 తేదీల్లో నిర్వహించనున్నారు. శుక్రవారం రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గ్రామ పెద్దలు జాతర ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు సమావేశం అయ్యారు. స్వామివారి జాతర ను కల్యాణోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని వర్గాలకు కులమతాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని తీర్మానించారు.

## మార్చి 28న ధర్నాను జయప్రదం చేయండి



**కూసుమంచి, మార్చి 6,మహా:** బిల్డింగ్, ఇతర నిర్మాణ రంగాల వర్కర్స్ యూనియన్ సమస్యలు పరిష్కరించాలని, డిమాండ్ చేస్తూ.. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మార్చి 28వ తేదీన నిర్వహించబోయే చలో ఢిల్లీ పార్లమెంట్ ముందు మహా ధర్నాను జయప్రదం చేయాలని, సంఘం జిల్లా కార్యదర్శి గుండెపంగు మల్లేష్ అన్నారు. శుక్రవారం చలో ఢిల్లీ కరపత్రాలను సీపీఐ మండల కార్యదర్శి భూక్య నరసింహ, బిల్డింగ్ వర్కర్స్ తో కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 60 సంవత్సరాలు దాటిన కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ బోర్డులను రద్దు చేసే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మార్చి 28న చలో ఢిల్లీ కార్యక్రమానికి మండలం నుండి వివిధ రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి భూక్య నరసింహ, వీరన్న, రవీందర్, బాన్షు, శ్రీకాంత్, నాగేశ్వరరావు, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రవి అన్న ఆశయాలను కొనసాగిస్తాం

**కూసుమంచి, మార్చి6 మహా:** విప్లవ మేధావి ప్రతిఘటన ఉద్యమ దళపతి కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ అలియాస్ రవి అన్న 9వ వర్ధంతి సభను సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 11న ఖమ్మం నగరంలో భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈరోజు గోడపత్రికని కూసుమంచిలో ఆవిష్కరించటం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పాలేరు డివిజన్ నాయకులు చెరుకుపల్లి వీరయ్య మాట్లాడుతూ తిరుమలాయపాలెం పిండిపోలు గ్రామంలో పుట్టి విద్యార్థి దశలోనే ఈ దేశంలో ఉన్నటువంటి అర్ధ వలస అర్ధ భూస్వామ్య వ్యవస్థను నిర్మూలించి ఆ స్థానంలో వ్యవసాయక విప్లవాన్ని ఇరుసుగా చేసుకుని కార్మిక వర్గ నాయకత్వాన నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించాలని భావించి అందుకు దీర్ఘకాలిక ప్రజాయుద్ధ అందాయే సరియైన మార్గమని అది ప్రతిఘటన ఉద్యమ సిద్ధాంత అవగాహనతోనే వీలవుతుందని 1968లో అజ్ఞాతంలోకి వెళ్లాడు గోదావరి లోయ పరివాహ ప్రాంతంలో ఆత్మరక్షణ దళాలు ఏర్పాటు చేసి ఆ దళాలకు అధిపతిగా ఉంటూ పేదలకు లక్షల లక్షలాది ఎకరాలు భూములు పంచడం జరిగింది అన్నారు.



# ప్రజా ఆరోగ్యం అంటే... ప్రభుత్వానికి అంత నిర్లక్ష్యమా

**కమీషన్లు వచ్చే పనులకు శంకుస్థాపనలు చేస్తారు కానీ... రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న మధిరలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న వంద పడకల ఆసుపత్రిని ప్రారంభించడానికి సమయం దొరకట్లేదా**

**నెలలుగా ప్రారంభానికి సిద్ధంగా ఉండి... ప్రారంభంకు నోచుకోని మధిర వంద పడకల ఆసుపత్రి**

**అక్కడ 50 పడకల ఆసుపత్రి తీసుకొచ్చాం... ఇక్కడ 50 పడకల హాస్పిటల్ తీసుకొచ్చాం... అని చెప్పుకొనుడు కంటే... గత ప్రభుత్వ హయాంలో పూర్తయిన 100 పడకల ఆసుపత్రిని ప్రారంభిస్తే ప్రజలు హర్షిస్తారు**

**మధిర 100 పడకల ఆసుపత్రి పరిశీలనలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు**

**మధిర మార్చి 7 మహా :** గత బిఆర్ఎస్ పార్టీ హయాంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మధిర వంద పడకల ఆసుపత్రి పదిహేను నెలలుగా ప్రారంభానికి నోచు కోకపోవడం దురదృష్టకరమని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు. ఈ సందర్భంగా వంద పడకల ఆసుపత్రిని స్థానిక టిఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు అనంతరం మీడియా మిత్రులతో మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ఆరోగ్యం పట్ల ఇంతటి నిర్లక్ష్యం వహించడం సరికాదని 15 నెలలుగా ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఆసుపత్రిని స్వయానా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర లో ప్రారంభిచక పోవడం మధిర ప్రజల దురదృష్టమని,గత ప్రభుత్వ హయాంలో కెసిఆర్ ప్రభుత్వాసుపత్రులకు పెద్దపీట వేసి ప్రభుత్వాసుపత్రులు అంటే నమ్మకం, భరోసా కల్పించారు అలాంటి నమ్మకాన్ని భరోసాని కనీసం కొనసాగించలేని దుస్థితిలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది అని కెసిఆర్ కట్టించిన ఆసుపత్రులను, నియమించిన వైద్య సిబ్బందిని ఉపయోగించుకొని ప్రజలకు వైద్య సేవలు ఇకనైనా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, ఉద్యమకారులు గడ్డం భద్రయ్య, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కటికల సత్యనారాయణరెడ్డి, మాజీ కౌన్సిలర్ అప్పారావు, నాయకులు ఆళ్ల నాగబాబు, ఉమరెడ్డి, మాజీ సర్పంచ్ బొగ్గుల వీరారెడ్డి, మాజీ ఎంపిటిసి మోరబోయిన ప్రసాద్, నాగేశ్వరావు పార్టీ వివిధ హోదాలో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

## వరిలో ఆశిస్తున్న సుడిదోమ-తీసుకోవాల్సిన జాగ్రత్తలు



**కూసుమంచి, మార్చి 6, మహా:** కూసుమంచి గ్రామంలో వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి శ్రీమతి రామడుగు వాణి సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వరి దుబ్బు చేసే దశ నుండి ఈనే దశలో ఉందని, ప్రస్తుతం ఉన్న వాతావరణ సుడిదోమ ఆశిస్తున్నట్లు గమనించడం జరిగిందని తెలియజేశారు. కావున, సకాలంలో దోమ ఉదృతి గమనించి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.

పిల్ల మరియు పెద్ద దోమలు నీటి పైభాగంలో దుబ్బుల మొదళ్ళ దగ్గర వుండి రసం పీల్చటం వలన పైరు లేత పసుపు వర్ణానికి మారుతుంది. ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు పొలంలో నీటిని గమనిస్తే తెట్టులాగా తేలియాడుతూ కనబడుతుంది. పైరు సుడులు సుడులుగా వలయాకారంలో ఎండిపోతూ ఉంటుందని తెలిపారు. ఉధృతి ఎక్కువైతే పొలం ఎండిపోయి పడిపోవటం, తాలు గింజలు ఏర్పడడం లేదా నూర్చినప్పుడు నూక అవ్వటం జరుగుతుంది.

పొలంలో నీరు ఎక్కువగా నిల్వ ఉన్నప్పుడు పగటి ఉష్ణోగ్రతలు 25-30” మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 21-20’ సెల్సియస్ మధ్య ఉన్నప్పుడు,నత్రజనిని అధిక మోతాదులో వాడినప్పుడు,కాలి బాటలు తీయని పొలాల్లో పైరు తొలిదశలో ఆకులను ఆశించే పురుగుల నివారణకు ఈ పురుగు ఉధృతి ఎక్కువవుతుంది. నివారణకు తొలి దశలో ఎసిఫేట్ 75 యస్ పి 1.5గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉంటే డైనోటెఫ్యూరాన్ 20 యస్.జి. 0.4 గ్రా. లేదా బ్యూప్రొఫెజిన్ 1.6 మి.లీ. లేదా పైమెట్రోజైన్ 50 డబ్ల్యు.జి 0.60 గ్రా. లేదా ట్రైఫ్లూమెజో పైరిమ్ 0.485 మి.లీ. లేదా ఇమిడాక్లోప్రిడ్ 40% ం ఎథిప్రోల్ 40% డబ్ల్యుజి 0.25 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పురుగు మందులు పిచికారి చేసే ముందు పొలంలో నీటిని తగ్గించి, పాయలు తీసి మొక్కల మొదళ్ళపై పడేట్లు పిచికారి చేస్తే మంచి ఫలితాలుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రియాంక మరియు రైతులు పాల్గొన్నారు.




# ఖమ్మంలో నిక్షిప్త చిట్‌ఫండ్ భారీ మోసం

## పరారీలో నిర్వాహకులు.. వందలాది బాధితుల ఆందోళన

- పోలీసులకు ఫిర్యాదు చేసిన డిపాజిట్‌దారులు - కంపెనీ కార్యాలయానికి తాళం.
- చెల్లింపులు నిలిపివేత - ప్రభుత్వం, పోలీసులు స్పందిస్తారా?
- చిట్ఫండ్ పేరిట వేలాది మంది పొదుపు నిధులు మాయం!
- నమ్మిన వారే ముంచిన మోసం - నిక్షిప్త చిట్‌ఫండ్ మాయజాలం!
- పోలీసుల విచారణ -ఒకరి అరెస్ట్, కానీ ముఖ్య నిర్వాహకులు పరారీలో!

**ఖమ్మం - మహా:** పరస్పర నమ్మకాన్ని బలపరుస్తూ నడచాల్సిన చిట్‌ఫండ్ వ్యవస్థ, తాజాగా ఖమ్మంలో ఓ కొత్త మోసానికి వేదికగా మారింది. సురక్షితమైన పొదుపుగా భావించి వేలాది మంది తమ జీవితాంతం గట్టిపడేసిన డబ్బును ఈ సంస్థలో పెట్టుబడి పెట్టగా, నిర్వాహకులు దానిని దారి మళ్లించి, చివరికి పారిపోయారు. ఖమ్మం నగరంలోని నిక్షిప్త చిట్‌ఫండ్ సంస్థ మోసానికి గురైన వందలాది కుటుంబాలు ఇప్పుడు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. పేద, మధ్య తరగతి ఉద్యోగులు, చిన్న వ్యాపారులు ఈ చిట్‌ఫండ్ సంస్థలో పెట్టుబడులు పెట్టగా, ఇప్పుడు వారి నిధులు మాయమయ్యాయి. దాదాపు రూ.10 కోట్లు వరకు ఈ సంస్థ వసూలు చేసిందని సమాచారం. మొదట్లో కస్టమర్ల నమ్మకాన్ని గెలుచుకున్న నిర్వాహకులు, గత కొన్ని నెలలుగా చెల్లింపులను నిలిపివేసి, చివరికి కార్యాలయానికి తాళం వేసి పరారయ్యారు.

### పరారీలో ముఖ్య నిర్వాహకులు!

ఈ కుంభకోణంపై ఫిర్యాదులు అందుకున్న పోలీసులు కరుణాకర్ అనే వ్యక్తిని అరెస్టు చేసి, 2 టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే, ముఖ్య నిర్వాహకుడు ఉమ మహేశ్వరరావు (తొర్రూరు ప్రాంతానికి చెందిన వ్యక్తి) పరారీలో ఉన్నాడు.

### ప్రభుత్వం స్పందించాలనే బాధితుల విజ్ఞప్తి

నష్టపోయిన డిపాజిట్‌దారులు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా మంత్రులు, అధికారులను తక్షణమే జోక్యం చేసుకోవాలని వేడుకుంటున్నారు. తమ కష్టార్జిత డబ్బు తిరిగి పొందేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని, పోలీసులు ఆ మోసగాళ్లను వెంటనే పట్టుకోవాలని కోరుతున్నారు. ఈ ఘటన లక్షలాది మంది పొదుపుదారుల నమ్మకాన్ని తాకిడి చేసిన విషాదకర సంఘటనగా మారింది.

### ముందుగా నమ్మకం - తర్వాత మోసం!

**2018లో ఖమ్మం నగరంలోని ద్వారకానగర్ ప్రాంతంలో నిక్షిప్త చిట్‌ఫండ్ సంస్థ ప్రారంభమైంది. తొలుత నియమితంగా చెల్లింపులు చేస్తూ, ప్రత్యేక బోనస్లు, ఆకర్షణీయమైన వాయిదాలు అందిస్తూ ప్రజలను ఆకట్టుకుంది. పెద్ద మొత్తంలో డిపాజిట్ దారులను సొంతం చేసుకున్న ఈ సంస్థ, చిట్టీలకు అధిక రాబడి లభిస్తుందని చెప్పి, మరిన్ని పెట్టుబడులు తీసుకుంది. అయితే, గత కొన్ని నెలలుగా చెల్లింపులను నెమ్మదింపుతూ, మోసపూరిత కార్యక్రమాలకు తెరలేపింది. ఈ వ్యవహారంలో ఖమ్మం జిల్లాతో పాటు, సూర్యాపేట, వరంగల్ జిల్లాలకు చెందిన వందలాదిమంది బాధితులున్నారు. పరిస్థితి ఆశ్చర్యంగా మారింది, ఎందుకంటే ప్రతి నెల వాయిదాలు కట్టాలని ఒత్తిడులు తెచ్చిన నిర్వాహకులు, ఇప్పుడు బాధితుల డబ్బు తిరిగి ఇవ్వాల్సి రావడంతో పరారయ్యారు!**

### బాధితుల ఆందోళన

**నిర్వాహకులను నిలదీయాలని బాధితులు కంపెనీ కార్యాలయానికి వెళ్ళగా, కార్యాలయంపై నుంచి బోర్డు తొలగించబడింది, తాళం వేయబడి ఉంది. పెట్టుబడిదారులు ఫోన్ కాల్‌లు చేసినా స్పందన లేకపోవడంతో, కంపెనీ యజమానులు పరారయ్యారని స్పష్టమైంది. దీంతో, దాదాపు 300 మంది బాధితులు జిల్లా రిజిస్ట్రార్‌ను ఆశ్రయించడంతో పాటు, పోలీసులకు ఫిర్యాదు చేశారు.**

## పులి-బెబ్బులి పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి




**కూసుమంచి, మార్చి 6, మహా:** కూసుమంచి మండలం, జీళ్ళచెరువు గ్రామంలో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవం సందర్భంగా శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి యువసైన్యం ఆధ్వర్యంలో బాబూ జగజ్జీవన్ రావు యువ నాట్య కళామండలి వారిచే సగర్వంగా సమర్పించు గొప్ప సాంఘీక నాటకం "పులి–బెబ్బులి"పోస్టర్ ని గౌరవ రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు అవిష్కరించారు. శ్రీరామనవమి ఉత్సవాలను వైభవంగా జరుపుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదాసు ఉపేందర్, జూకూరి గోపాల్ రావు, మంకెన వాసు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, డైరెక్టర్ మొక్క ఉపేందర్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఐతగాని రాంగోపాల్ పాల్గొన్నారు.

## సాగునీటిని అందించాలని మంత్రికి వినతి



**కూసుమంచి, మార్చి 6, మహా:** కూసుమంచి మండల పరిధిలోని, లాల్ సింగ్ తండా, సంధ్య తాండ గ్రామాలకు త్రాగు, సాగునీరు అందించాలని కోరుతూ, శుక్రవారం సీపీఐ కూసుమంచి మండల సమితి ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణా శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారికి కూసుమంచి లోని మంత్రి క్యాంపు కార్యాలయం నందు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని పార్టీ నాయకులు అందజేశారు. భక్త రామదాసు ప్రాజెక్టు ప్రారంభం అయిన నాటి నుండి లాల్ సింగ్ తండాకు సాగునీరు అందకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని, వెంటనే భక్త రామదాసు ప్రాజెక్ట్ కు పైప్ లైన్ లింక్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించి సమస్యను పరిష్కరించాలని సీరియస్ గా చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రికి పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి నరసింహా, జిల్లా సమితి సభ్యులు మల్లేష్, మండల నాయకులు శ్రీకాంత్,వీరన్న రవీందర్, నాగ, భానుసు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

## నాగార్జునసాగర్ రెగ్యులేటర్ వద్ద కృష్ణా-గోదావరి జలాల కలయిక



**కల్లూరు - మహా:** ఖమ్మం జిల్లాలోని కల్లూరు మండలం కప్పలబంధం వద్ద చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను నాగార్జునసాగర్ మెయిన్ కెనాల్‌కు విడుదల చేయడంతో సాగునీటి కరవుతో విలవిలలాడిన ఖమ్మం జిల్లాకు కొత్త జీవం లభించింది. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అతిథిగా హాజరై, అధికారికంగా నీటిని విడుదల చేశారు. అనంతరం గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పసుపు, కుంకుమ నీటిలో కలిపి ప్రకృతి దేవతకు నివేదించారు.ఇక, రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీనియర్ నేత తుమ్మల నాగేశ్వరరావుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "సీతారామ ప్రాజెక్టు రూపకల్పన, అమలులో అపర భగీరథుడిగా తుమ్మల నాగేశ్వరరావు చేసిన కృషి మరవలేనిది. కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు, జిల్లా కాంగ్రెస్ నాయకుడు పసుమర్తి చంద్రరావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
8-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక

## వధువరులను ఆశీర్వదించిన ఇల్లందు ఎమ్మెల్యే



**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం మాణిక్యారం మాజీ ఎంపీటీసీ శివరాత్రి పార్వతి అచ్చయ్య దంపతులు కుమారుడు నవీన్జ్యోతి రిస్పెషన్ వేడుక కారేపల్లి క్రాస్ రోడ్‌లో నిర్వహించారు. ఈ వేడుకకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై వధువరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ముత్యాల సత్యనారాయణ, పగడాల మంజుల, తోటకూరి పిచ్చయ్య, నర్సింగ్ శ్రీనివాసరావు, ముత్యాల వెంకటప్పారావు, హన్మకొండ రమేష్, దారావత్ మంగీలాల్, అడ్డగోడ ఐలయ్య, అజ్మీర వీరన్న, బానోత్ రూప్లా, బత్తుల శ్రీనివాసరావు, అడపా పుల్లారావు, కడియాల సుధాకర్, దమ్మాలపాటి ప్రభాకర్, కడియాల రాజు, చాగంటి వెంకటేశ్వర్లు, భూక్యా సైదా, పాకాలపాటి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## జీపీ వర్కర్లకు గ్రీన్ చానల్‌లో వేతనాలు ఇవ్వాలి

**కారేపల్లి, మహా:** ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో గ్రీన్ చానల్ ద్వారా గ్రామపంచాయతీ వర్కర్లకు వేతనాలు ఇవ్వాలని సీఐటీయు కారేపల్లి మండల కన్వీనర్ కే.నరేంద్ర డిమాండ్ చేశారు. జీపీ వర్కర్లకు పెండిగ్ వేతనాలు, వేసవీలో వర్కర్ల విధులలో సమయాలలో మార్పు చేయాలని కోరుతూ శుక్రవారం జీపీ వర్కర్లు సీఐటీయు ఆధ్వర్యంలో ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కే.నరేంద్ర మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న జీపీ కార్మికులకు గ్రీన్ చానల్‌లో ప్రతినెల వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చిందని దానిని వెంటనే అమలు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జీపీ వర్కర్‌యూనియన్ నాయకులు ఎస్‌కె.హుస్సెన్, ఎస్. నాగేశ్వరరావు, పాలిక తిరపతయ్య, ఆదెర్ల గౌతమ్, హిట్లర్, శ్రీను, ఉపేందర్, వెంకటేష్, గామి తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శి విధులు అడ్డుకున్న వ్యక్తులపై కేసు

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం గిద్దవారిగూడెం కార్యదర్శి విధులను అటం కపర్చిన వ్యక్తులపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు కారేపల్లి ఎస్సై ఎన్.రాజారాం తెలిపారు. గ్రామానికి త్రాగునీటి అవసరాలను తీర్చే ప్రభుత్వ బోరును సొంతానికి వినియోగించుకోవటమే కాక అడ్డుచెప్పినందుకు వివాదానికి దిగి కార్యదర్శి విధులను అటంకపర్చారు. దీనిపై కార్యదర్శి రమేష్ ఇచ్చిన పిర్యాదు మేరకు ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోని కేసు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై రాజారాం తెలిపారు.

## ప్రజాపంపిణి వ్యవస్థ నిర్వీర్యం




**కారేపల్లి, మహా:** పేదలకు నిత్యావసర వస్తువులు అందించే ప్రజాపంపిణి వ్యవస్థకు నిధులు తగ్గించి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ విమర్శించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకోని కారేపల్లి మండలం గాంధీనగర్‌లో ఈసం లక్ష్మి అధ్యక్షతన సదస్సు జరిగింది. ఈసదస్సులో ఐద్వా నేత మెరుగు రమణ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య చీలికలు తేవటానికి మను ధర్మాన్ని ముందుకు తీసుకవస్తుందన్నారు. కుల, లింగ వివక్ష అంతర్భాగమైన మనుధర్మంతో తన పబ్బం గడుపుకోవాలని చూస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్ పధకం ఆహ్వానించదగినద్కెనా బస్ సంఖ్య పెంచకుండా మహిళలను కించపరిచేలా ఉచిత బస్ ఉందన్నారు. ప్రతి గ్రామానికి బస్‌లను నడపాలని డిమాండ్ చేశారు. 6 గ్యారంటీలను అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఉచిత బస్, ఉచిత కరెంట్ లను మాత్రమే అమలు చేస్తుందన్నారు. ఫాషన్ పెరేడ్ లకు మహిళ దినోత్సవం వేడుక కాకుడదని, మహిళ హక్కుల కోసం గళం విప్పేదిగా ఉండాలన్నారు. సదస్సుకుమందు గాంధీనగర్ మహిళలు ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు కే.నీలిమ, బీ.అచ్చమ్మ, కే.సుజాత, జీ.జగ్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణం, పార్టీ విస్తృతికై కార్యాచరణ


**ఖమ్మం - మహా:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సంస్థాగత నిర్మాణం, పార్టీ విస్తృతికై కార్యాచరణ రూపొందించుకుని ముందుకు సాగాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీ శతాబ్ది ఆవిర్భావ ఉత్సవాల నేపథ్యంలో పార్టీని బలోపేతం చేసే దిశగా కార్యక్రమాలు ఉండాలన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఖమ్మంజిల్లా కార్యవర్గ సమావేశం శుక్రవారం స్థానిక గిరిప్రసాద్ భవన్ లో జాగర్లమూడి రంజిత్ కుమార్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ ఇది మహాసభల సంవత్సరమని ప్రజా సంఘాల మహాసభలతో పాటు పార్టీకి సంబంధించి శాఖ, మండల, జిల్లా మహాసభలు నిర్వహించాల్సి ఉందన్నారు. ఖమ్మంజిల్లాలో ఏప్రిల్ 15 నాటికి గ్రామశాఖ మహాసభలను పూర్తి చేయాలని ఆయన సూచించారు. గ్రామశాఖ మహాసభల - సందర్భంగా ఉత్సాహపూరిత వాతావరణం నెలకొనేవిధంగా ఏర్పాట్లు చేయాలన్నారు.



# వైభవంగా స్వామివారి కల్యాణ మహోత్సవం

## వకుళ మాత కళ్యాణ మండపం ప్రారంభం

- భక్తిశ్రద్ధలతో జలపాతం లాంటి హర్షధ్వానాలు
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పూజలు
- ఆలయాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ



**ఏర్రుపాలెం - మహా:** ఆధ్యాత్మిక చైతన్యాన్ని ప్రతిఫలించే జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నేడు మహోత్సవోత్సాహంతో నిండిపోయింది. భక్తిశ్రద్ధల మధ్య, వేదఘోషల మధురనాదంతో స్వామివారి కల్యాణ మహోత్సవం అద్భుతంగా జరిగింది. ఈ మహోన్నత వేడుకలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. జమలాపురంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన వకుళ మాత కళ్యాణ మండపం ఈరోజు భక్తుల సేవలోకి వచ్చింది. భక్తులకు మరింత విస్తృతమైన సేవలు అందించాలనే సంకల్పంతో ఈ మండపాన్ని నిర్మించారని ఆలయ పాలక మండలి సభ్యులు తెలిపారు. మండపం ప్రారంభోత్సవం సందర్భంగా వేదపండితులు మంగళ వాద్యాలతో స్వామివారి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, "జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకమైన ఆధ్యాత్మిక కేంద్రంగా ఎదగాలని మనసారా కోరుకుంటున్నాను. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించి భక్తులకు మరింత సౌకర్యాలను అందించేందుకు కృషి చేస్తుంది" అని తెలిపారు. మహోత్సవం సందర్భంగా నృత్య, సంగీత ప్రదర్శనలు భక్తులకు



అపూర్వమైన అనుభూతిని కలిగించాయి. భక్తులు సాంస్కృతిక కార్యక్రమాలను ఆస్వాదిస్తూ స్వామివారి దివ్య మహోత్సవాన్ని హృదయపూర్వకంగా అనుభవించారు.

### భక్తిశ్రద్ధల మధ్య స్వామివారి కళ్యాణ మహోత్సవం

సంవత్సరానికి ఒకసారి నిర్వహించే ఈ మహోత్సవంలో భక్తజనం ఉత్సాహంగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. సుమారు 20 వేల మంది భక్తులు ఈ వేడుకకు హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అర్చకులు పురోహితులు స్వామివారి కళ్యాణాన్ని సంప్రదాయ పద్దతిలో నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.



# పార్కుల పర్యవేక్షణలో మున్సిపల్ కమిషనర్

**ఖమ్మం - మహా:** నగరంలోని పార్కులు ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు మూలస్తంభాలుగా నిలవాలి. ఈ నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ నగరంలోని ప్రధాన పార్కులను సందర్శించి, వాటి నిర్వహణపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. పార్కుల్లో వాకర్లకు, పిల్లలకు అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. నగరపాలక సంస్థ పరిధిలోని 28, 29, 30, 32, 35, 54 డివిజన్ల పార్కులను మున్సిపల్ కమిషనర్ హార్టికల్చర్ అధికారితో కలిసి పరిశీలించారు. పచ్చదనం, శుభ్రత, వాకింగ్ ట్రాక్‌లు, పిల్లల ఆట స్థలాలు, ఓపెన్ జిమ్, నీటి సరఫరా, మరుగుదొడ్లు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. పార్కుల నిర్వహణలో లోపాలుంటే తక్షణమే నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పార్కులు ప్రజలకు ఆరోగ్యాన్ని మెరుగుపరిచే కేంద్రాలు కావడంతో, అక్కడ వచ్చే వాకర్లకు, పిల్లలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచాలని కమిషనర్ స్పష్టం చేశారు. పిల్లల ఆట స్థలాల్లోని పరికరాలు, ఓపెన్ జిమ్ యంత్రాలు సక్రమంగా పనిచేస్తున్నాయా? ఎక్కడైనా మరమ్మతులు అవసరమైతే వాటిని వెంటనే దిద్దుబాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

### శుభ్రత, నీటి సరఫరా, మరుగుదొడ్లపై ఆదేశాలు

పార్కుల్లో నీటి సరఫరా, మరుగుదొడ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని కమిషనర్ స్పష్టం చేశారు. వాకింగ్ ట్రాక్‌లు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, పార్కులను మరింత ఆకర్షణీయంగా మార్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్కుల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో కమిషనర్ మాట్లాడి, వారి పనితీరు, విధుల నిర్వహణ పై సమీక్ష చేశారు. ఎవరు ఏ పని చేస్తున్నారు? ఎంత సమయం కేటాయిస్తున్నారు? అనే అంశాలను తెలుసుకుని, పార్కులను శుభ్రంగా ఉంచేలా సమర్థవంతమైన విధానం అమలు చేయాలని ఆదేశించారు. సిబ్బందికి అవసరమైన పరికరాలు అందుబాటులో లేకపోతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## నాణ్యమైన విద్యుత్‌ను అందించండి..

**కూసుమంచి, మార్చి 6, మహా:** పాలేరు, మిషన్ భగీరథ త్రాగునీటి ప్రాజెక్టును ఖమ్మం జిల్లా విద్యుత్ శాఖ, సూపర్ ఇంటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి పరిశీలించారు. వేసవికాలం దృష్ట్యా , పాలేరు సబ్ స్టేషన్, మిషన్ భగీరథ ప్లాంట్ ను సందర్శించారు. సంబంధిత విద్యుత్ మోటార్ల ట్రాన్స్ ఫార్మర్లను , లైన్లను సరఫరా పరిస్థితిని, పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. అనుకోకుండా ఏదైనా సరఫరాలో అవాంతరం ఎదురైనచో, సబ్ స్టేషన్ లో సిద్ధంగా ఉన్న ప్రత్యామ్నాయ లైన్ల నుంచి సరఫరా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి కూసుమంచి ఏడీఈ బి కోక్యానాయక్, పాలేరు ఏఈ బి. తావుర్యా ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రొద్దుటూరు గ్రామంలోని ముత్యాలమ్మ బొడ్రాయి జాతరలో పాల్గొన్న నందినమ్మ..

**చింతకాని, మార్చి 7 (మహా):** మండల పరిధిలోని పొద్దుటూరు గ్రామంలో ముత్యాలమ్మ బొడ్రాయి జాతరకుఅమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మల్లు నందిని విక్రమార్క కలిసిన టిఆర్ఎస్ అధ్యక్షుడు పెంటల పుల్లయ్య గ్రామంలో జరిగిన బొడ్రాయి మహోత్సవానికి విచ్చేసిన నందిని విక్రమార్కకు పెంటాల పుల్లయ్య ఘనంగా స్వాగతం పలికి కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఇష్టంతో చదివితే ఉజ్వల భవిష్యత్తు

**నెలకొండపల్లి, మార్చి 7 మహా:** విద్యార్థులు ఇష్టంతో చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పిఎంఆర్ ట్రస్ట్ అధినేత పెందుర్తి రవి అన్నారు. శుక్రవారం మండలం లోని భైరవునిపల్లి గ్రామంలో ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు తో సరదాగా ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...... విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే చదువు ను ఇష్టంగా చదవాలని అన్నారు. చదువులో క్రమశిక్షణ ఎంతో అవసరమని క్రమశిక్షణ లేకపోతే బంగారు భవిష్యత్తుకు బాటలు ఉండమని విద్యార్థులకు క్రమశిక్షణ అలవర్చుకొని భవిష్యత్తులో కుటుంబానికి, సమాజానికి ఉపయోగపడితే అదే ఆనందం అని వివరించారు. ప్రతి ఒక్కరూ కలలు కానీ అవి సహకారం చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు చెడువేసినలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని వ్యసనాలను దరిచే దరిచేరనీయరాదని తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడ నైపుణ్యాలు పెంచుకొని శారీరిక మరియు మానసిక దృఢత్వాన్ని అలవర్చుకోవాలని పేర్కొన్నారు.



## 2030 కల్లా లింగ సమానత్వాన్ని సాధించాలి

**ఖమ్మం - మహా:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ ఆధ్వర్యంలో టేకులపల్లిలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి బాలల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ శ్రీమతి భారతరాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, లింగ సమానత్వం సాధించాలంటే సమిష్టి కృషి అవసరమని పేర్కొన్నారు. జెండర్ ఈక్వాలిటీ స్ట్రాటజీ 2022–2025 అనే ఐక్యరాజ్యసమితి కార్యాచరణ ప్రణాళిక క్షేత్రస్థాయిలో విజయవంతమైతేనే మహిళా సాధికారత సాధ్యమని వివరించారు. ఇప్పటికీ మహిళల నాయకత్వంలో ప్రాతినిధ్యం తక్కువగా ఉందని భారతరాణి ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంట్, స్థానిక సంస్థలు, కార్పొరేట్ మేనేజ్మెంట్ స్థాయుల్లో మహిళల ప్రాతినిధ్యం కేవలం 27% నుంచి 36% మాత్రమే ఉండటం సమానత్వ లక్ష్య సాధనకు ప్రధాన అడ్డంకిగా పేర్కొన్నారు.

## అభివృద్ధి చిరుజల్లులు

**భద్రాచలం - మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో శాంతి, అభివృద్ధి, యువత అభ్యున్నతికి కృషి చేస్తోంది. చర్ల మండలంలో ఘనంగా నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ పోటీలు ఆదివాసీ యువతకు నూతన శక్తి నింపాయి. ఈ పోటీల ద్వారా క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు మావోయిస్టు ప్రభావాన్ని నిరోధించేందుకు పోలీసులు చేపడుతున్న సృజనాత్మక కార్యక్రమాలకు ఉదాహరణగా నిలిచాయి. మార్చి 5న ప్రారంభమైన మండల స్థాయి వాలీబాల్ పోటీలు ఉత్కంఠభరితంగా ముగిశాయి. ఈ పోటీల్లో 56 జట్లు పాల్గొనగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాత్రమే కాకుండా చత్తీస్‌గఢ్ ఏజెన్సీ గ్రామాల నుంచి కూడా యువ క్రీడాకారులు భారీ సంఖ్యలో పాల్గొనడం విశేషం. వాలీబాల్ ఆట మైదానంలో యువ క్రీడాకారుల ప్రతిభను చూసి పోలీసు ఉన్నతాధికారులు, ప్రజలు ఉల్లాసభరితంగా ఈ పోటీలను వీక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ మాట్లాడుతూ,
"క్రీడలు యువతలో మానసిక ఉల్లాసాన్ని పెంచడంతో పాటు అనైతిక మార్గాలకు దారితీసే మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. క్రీడల ద్వారా సమాజంలో స్నేహభావం, శాంతి, సహకార భావాలు పెరుగుతాయి. మారుమూల ప్రాంతాల్లో నివసించే యువతకు క్రీడలు జీవితాన్ని మార్చే మార్గాన్ని చూపగలవు" అని వ్యాఖ్యానించారు. నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ నాయకత్వం ఇప్పుడు ఆదివాసీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని ఎస్పీ రోహిత్ రాజు స్పష్టం చేశారు. అభివృద్ధి, విద్య, క్రీడలు, ఆరోగ్య పరిరక్షణ ద్వారా ఈ ప్రాంత యువతను మావోయిస్టు సిద్ధాంతాల నుండి దూరం చేయడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ప్రకటించారు.



FOLLOW: @ANNTELUGU
8-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**నేలకొండపల్లి, మార్చి 7 మహా:** మండలం లోని కొత్తకొత్తూరు సబ్ స్టేషన్ పరిధి లోని గ్రామాలలో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్లు ను కొట్టటం కోసం సరఫరా ను నిలిపివేస్తున్నట్లు నేలకొండపల్లి ఏఈ కె.రామారావు ఒక ప్రకటన లో పేర్కొన్నారు. మండలం లోని కొత్తకొత్తూరు, పాత కొత్తూరు, తిరుమాలపురం, అనంతనగర్, బోదులబండ, రామచంద్రాపురం, కోరట్లగూడెం గ్రామాలలో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా ను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా ను నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. కావునా వినియోగదారులు గమనించి సిబ్బందికి సహకరించాలని కోరారు.





## ఘనంగా రాయల సుభాష్ చంద్రబోస్ వర్ధంతి

అశ్వారావుపేట/ములకలపల్లి, మార్చి 7, మహా: సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి రాయల సుభాష్ చంద్రబోస్ తొమ్మిదో వర్ధంతి సభ గుట్టగూడెం గ్రామంలో నిర్వహించారు. సభకు సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి కుంజ కృష్ణ అధ్యక్షత వహించారు. సభలో మాట్లాడిన కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎస్కే ఉమర్, రాయల సుభాష్ చంద్రబోస్ విప్లవ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేశారని, పార్టీ విభజనలను వ్యతిరేకించి న్యూ డెమోక్రసీని బలోపేతం చేశారని పేర్కొన్నారు. ఆయన ఆదర్శాలను కొనసాగిస్తూ ఈ నెల 11న ఖమ్మంలో వర్ధంతి సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సవల ఆదినారాయణ, కడియం భాస్కర్, సున్నం వీరస్వామి, గొర్రె సీతారాములు, సున్నం బోడన్న, తాటి పోతన, పొట్ట భద్రమ్మ, తాటి ఆదెమ్మ, కారం వెంకటేశ్వర్లు, వంక సురేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌ను అభినంధించిన సెక్రటరీ

**మహా భద్రాచలం:** వినూత్న ఆలోచనలకు పెట్టింది పేరు భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ ఐఏఎస్. ఇటీవల కాలంలో భద్రాచలం ఐటీడీఏ పరిధిలో ఆయన కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామును రూపకల్పన చేసి అమలు చేస్తున్నారు. గిరిజన విద్యాసంస్థల్లో కెరీర్ గైడెన్స్ సంబంధించి పోస్టర్ల ఏర్పాటు, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ఈ ప్రోగ్రాం విజయవంతంగా అమలవుతోంది. ఈ కెరియర్ గైడెన్స్ ప్రోగ్రాం విషయం ట్రైబల్ వెల్ఫేర్ ప్రత్యేక సెక్రటరీ శరత్ దృష్టికి వెళ్ళింది. ఎంతో ప్రయోజనకరమైన ఈ ప్రోగ్రామును ఆయన ఎంతగానో మెచ్చుకున్నారు. ఐటీడీఏ పీవో రాహుల్ పై ప్రశంసల జల్లు కురిపించారు. ఇది అద్భుతమైన ఆలోచనని కితాబుని ఇచ్చారు. అంతేకాదు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ఐటీడీఏల పరిధిలో... భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ రూపొందించిన కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామును స్ఫూర్తిగా తీసుకొని అమలు చేయాలని ఆదేశాలు కూడా జారీ చేయడం జరిగింది. భద్రాచలం ఐటిడిఏ అమలు చేస్తున్న కెరీర్ గైడెన్స్ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల్లో అమలు చేయాలని సెక్రటరీ సర్క్యులర్ జారీ చేయడం పిఓ రాహుల్ చర్యలపై ప్రశంసల జల్లు కురుస్తున్నాయి. గిరిజన విద్యా సంస్థల్లో విద్యా ప్రగతికి ఇప్పటికే అనేక విద్యా సంస్కరణలు తీసుకొస్తున్న పీవో రాహుల్ చేపట్టిన మరో సంస్కరణ సత్ఫలితాలు ఇవ్వడంతో అందరూ పిఓ ను అభినందిస్తున్నారు.






### కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడిబీఆర్ఎస్ మద్దతు

బీసీల రిజర్వేషన్లను కేవలం బిల్లుల రూపంలో ప్రవేశపెట్టడం మాత్రమే కాకుండా, వాటి అమలుకు కేంద్రాన్ని ఒప్పించే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. పార్లమెంటులో ఈ అంశంపై కాంగ్రెస్ చిత్తశుద్ధితో పోరాడితే, బీఆర్ఎస్ పూర్తి మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి పెంచి ఓబీసీల ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, అలాగే రాష్ట్ర మంత్రివర్గంలో ఖాళీగా ఉన్న ఆరు మంత్రిపదవులను బీసీలకు కేటాయిం చాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు ముఖ్యమైన శాఖలను కేటాయించాలని, తక్కువ ప్రాధాన్యత కలిగిన శాఖలతో బీసీలకు అన్యాయం చేయవద్దని హెచ్చరించారు.

# బీసీలకు రిజర్వేషన్లు బీఆర్ఎస్ పోరాటమే

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర విమర్శ

**ఖమ్మం - మహా:** రాష్ట్రంలో బీసీల హక్కుల సాధన కోసం కొనసాగుతున్న రాజకీయ పోరాటాలు కీలక మలుపు తీసుకున్నాయి. బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లను కల్పించే మూడు వేర్వేరు బిల్లులను ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం, బీఆర్ఎస్ పోరాటాల విజయమేనని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పేర్కొన్నారు. బీసీల న్యాయమైన హక్కుల సాధనకు ప్రభుత్వం వెనకడుగు వేసే పరిస్థితి లేకుండా పోయిందని, ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ఆందోళనలు మిన్నంటడంతో కాంగ్రెస్ పాలిత రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని విమర్శించారు.

### బీసీల రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం

బీసీల హక్కుల పరిరక్షణ కోసం విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించేలా మూడు ప్రత్యేక బిల్లులను ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే, దీనిని బీఆర్ఎస్ పోరాట విజయంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అభివర్ణించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల న్యాయమైన వాటాను అణిచివేయడానికి ప్రయత్నించిందని, ఇప్పుడు బీఆర్ఎస్ నిరంతర పోరాటంతో ఈ నిర్ణయం వెలువడిందని చెప్పారు.

### కుల గణన సర్వేపై విమర్శలు

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వే అశాస్త్రీయంగా జరిగిందని, అందులో అనేక గణితపరమైన తప్పులు ఉన్నాయని ఎంపీ రవిచంద్ర ఆరోపించారు. తమ పార్టీ లెక్కల ఆధారంగా ప్రభుత్వ నివేదిక తప్పులతడకగా ఉందని నిరూపించడంతో, తిరిగి సర్వే నిర్వహించేందుకు ప్రభుత్వం అంగీకరించిందని గుర్తు చేశారు.

### కామారెడ్డి డిక్లరేషన్ అమలు బీఆర్ఎస్ పట్టుదల

బీసీలను అన్ని రంగాల్లో ఎదురవుతున్న అన్యాయాల నుంచి రక్షించేందుకు బీఆర్ఎస్ నిరంతర పోరాటం చేస్తోందని, ముఖ్యంగా కామారెడ్డి డిక్లరేషన్ అమలు కోసం ఆందోళనలు చేపట్టడంతో, ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సి వచ్చిందని అన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో బీసీలకు సరైన ప్రాధాన్యం లేకపోవడం ఆందోళన కలిగించే అంశమని, దీనిపై ప్రభుత్వాన్ని నిలదీయడం వల్లే కాంగ్రెస్ వెనకడుగు వేసిందని చెప్పారు.